# Z సైన్స్ ఫిక్షన్

## - మరి కొన్ని కథలు



డా.మధు చిత్తర్వు

**'Z' - Science Fiction - Marikonni Kathalu**
by **Dr. Madhu Chittarvu**

First Edition: December, 2019

© Author

Address :
**Dr. Madhu Chittarvu**
M.D., FICP,
Vijaya Medical & Heart Clinic,
2-2-23/2, SBH Colony, Bagh Amberpet,
Hyderabad-500 013.
Mobile: 98480 44126
madhuchittarvu@yahoo.com

Copies: 500

Book Price : Rs. 150/-

*Book Designing & Production:*
**JV Publications: Jyothi Valaboju,**
Cell: 80963 10140,
jyothivalaboju@gmail.com

For Copies:
**Jyothivalaboju**
Phone: 80963 10140

& All Major Book Shops

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835, 93999 32729

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44, Mob: 040-2761 8261

# జడ్‌లో...


❖ **సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ**

| | | |
|---|---|---|
| 1. | జడ్ | 13 |
| 2. | కొత్తమందు | 30 |
| 3. | రోఛెస్ | 43 |
| 4. | ఆనంద భవన్ | 61 |
| 5. | రూబీ ఐ లవ్ యూ | 74 |
| 6. | జాగిలాలు | 87 |
| 7. | నీలి కొండలు | 97 |
| 8. | జాలం | 113 |
| 9. | నక్షత్రభరిణ | 122 |
| 10. | వలయం | 130 |
| 11. | అంగారకం | 140 |
| 12. | సమాంతరం | 162 |

❖ **మెడికల్ ఫిక్షన్**

| | | |
|---|---|---|
| 13. | డి.ఎన్.ఆర్ | 197 |
| 14. | నిర్ణయం | 206 |
| 15. | ప్రెజెంటేషన్ | 215 |
| 16. | పునరాగమనం | 222 |
| 17. | అర్ధరాత్రి కవతల వైపు | 232 |

❖ **నాన్ సైఫీ**

| | | |
|---|---|---|
| 18. | ఎయిర్ పోర్ట్ | 242 |
| 19. | ఆఖరి పద్యం | 257 |

# Z

తెర తొలగించి కిటికీలోంచి చూస్తే దూరంగా కొండలమీద నుంచి లోయలోకి వ్యాపించిన చెట్లమీదా, పొదలమీదా అస్పష్టంగా పరదా కప్పినట్లు బూడిదరంగులో వెన్నెల. తెల్లటి మేలిముసుగులా పొగమంచు పొర.

కనుచూపు మేర ఏమీ కదలిక లేదు. చీకటీ వెన్నెలా – మంచుతో తడిసిన చెట్లని ఆకుపచ్చని బూడిదరంగులోకి మార్చేశాయి. నల్లమబ్బు తునకలు నిండిన ఆకాశంలో పడమటి మూల అర్ధచంద్రుడు పేలవంగా వెలుగుతున్నాడు.

'ఠక్' 'ఠక్' 'ష్ ష్... హ! హ!' అడుగుల చప్పుడు. ఎండుటాకులు నిండిన రాళ్ళమీద... ఏదో జంతువు ఊపిరిలాగా...!

ఇప్పుడు పూర్తిగా మెలకువ వచ్చి మెదడు చైతన్యవంతమైంది.

ఎ.కె. 47 రైఫిల్ వ్యూ ఫైండర్‌లో నుంచి ఫోకస్ చేయసాగాను. ప్లస్ ఆకారంలో ఉన్న ఎర్రని చారల మధ్యగా దూరంగా తూలుకుంటూ చేతులు అటూ ఇటూ బొమ్మలలాగా కదుల్తూ అడుగులు వంకరగా వేస్తూ ఊగిపోతూ వస్తున్నారు

నల్లటి నీడల్లాగా. చీకట్లో వాళ్ళ ముఖాలు స్పష్టంగా కనబడలేదుగానీ, రేగిన చింపిరి జుట్టు, నడిచే అవకతవక నడకా, క్రమంగా పెరిగి పెద్దదవుతున్న వాళ్ళ ఊపిరి చప్పుడు... వినిపిస్తూనే ఉన్నాయి. కనీసం ఆరుమంది. ఇద్దరు విరబోసిన జుట్టుతో ఉన్న స్త్రీలు.

మరింత దగ్గరికి రాసాగారు. నేనున్న గెస్ట్‌హౌస్ కొంచెం ఎత్తైన స్థలంలో ఉంది. చుట్టూ చిన్న కంచె మాత్రమే ఉంది. గేటులోంచి సన్నని రాళ్ళదారి గెస్ట్ హౌస్ ముఖద్వారందాకా వంకరలు తిరుగుతూ సాగివచ్చింది.

గురి పెట్టాను.

ఇప్పుడు భయం తగ్గి ఆలోచనా, విచక్షణా నశించి అసంకల్పిత ప్రతీకార చర్యలే అలవాటయిపోయాయి.

మరింత దగ్గరగా అడుగుల చప్పుడు! కంచెని తొక్కుతూ గేటుని తీయకుండానే దానిమీద నడిచి పడుతూ లేస్తూ ఊపిరి చప్పుడు గురకలా తీస్తూ వచ్చేస్తున్నారు!

తలలు పక్కకి తిప్పి సగం తెరిచిన జీవం లేని కన్నులు, మడతలు పడి శిథిలం అయిన దవడల్లోంచి కనిపించే దంతాలు కోరల్లాగా.. బ్రతికి ఉన్న చచ్చినవాళ్ళు; నడిచే శవాలు!

ఆకలితో ఉన్నప్పుడు వాటికి ఏ కంచే, గోడా, గేటూ, తలుపూ అడ్డం రావు.

క్రూరమృగాల్లాగా, వేటాడే దెయ్యాల్లాగా, ఒకటే లక్ష్యంతో ముందుకి నడుస్తూ వచ్చేస్తున్నారు.

వాళ్ళని నడిపించేది ఒకటే!

ఆకలి. ఇన్‌స్టింక్ట్. ఆఘ్రాణ శక్తి.

వాళ్ళకి చావు లేదు, నొప్పి లేదు, బాధా లేదు!

చనిపోయినవాళ్ళకి చావేంటి మళ్ళీ!

వారి తలలకి గురిచూసి ట్రిగ్గర్ నొక్కాను. గన్ అటూ ఇటూ తిప్పాను.

ఎర్రగా పేలిన తల వంద ముక్కలుగా పీలికలుగా ఎగిరి గాలిలో కలిసింది.

# కొత్తమందు

'సృష్టిలో తీయనిది స్నేహమేనోయి' తీయగా పాడుతోంది హసిత.

"స్నేహం కంటే తీయనిది ప్రేమ.. అదీ నీకు నాకు మధ్య..." అన్నాను నేను. ఘాట్‌రోడ్‌లో వేగంగా పోవడం కష్టం. చుట్టూ ఎత్తైన కొండలు. కొండలమీద దట్టంగా చెట్లు. రోడ్డు పాములా మెలికలు తిరిగి కొండను చుట్టుకుపోతోంది. ఇనోవా కారుని ఆ పెద్ద మెలికల్లో లాఘవంగా తిప్పుకుంటూ, పాటలు పాడుకుంటూ ప్రయాణిస్తున్నాం ఇద్దరం.

"ప్రేమకంటే మించినది, స్నేహం కంటే మించినది ఇంకేదో వుందట! ఈ మధ్యన ఓ రచయిత్రి అంటోంది!" అన్నాను.

"ఏమిటది?"

"చెప్పలేదు. మీరే వూహించుకోండి అంది. ఏదయి వుంటుంది?"

"డబ్బేమో....!"

షాక్ తిన్నాను. "నిజంగా...! నేను 'త్యాగం' అనుకున్నాను!"

"డబ్బుతో ప్రేమని కొనవచ్చనుకుంటా!" అంది హసిత.

ఆడవాళ్ళు ఎంత సినికల్‌గా ఆలోచించగలరు!

"స్నేహం తీయనిది కాబట్టే ఇప్పుడు ఈ వానలో మబ్బుల మధ్య ఘాట్‌రోడ్‌లో కొండల మధ్య లోయలోని మారుమూల పల్లెటూరికి వెళుతున్నాం" అన్నాను.

"అరకు వెళ్ళే దారిలో అనంతగిరి తర్వాత ఒక పక్క దారి పడితే కొండ కిందకి ఇరవై కిలోమీటర్లు దిగితే వస్తుంది ఈ వూరు. పేరు భీంపల్లి. ఇక్కడే నా రీసెర్చి సెంటర్. నువ్వు, హసితా తప్పక రావాలి! వచ్చి తీరాల్సిందే!"

బాల్యమిత్రుడూ, మెడికల్ కాలేజీ రోజుల నుంచి ఇప్పటికీ నాతో 'కాంటాక్ట్'లో వున్నవాడు డాక్టర్ రంగనాథం.

ఈ రంగనాథం చాలా బ్రిలియంట్‌గా వుండేవాడు. ఆ రోజుల్లో కాలేజీలో ఫిజియాలజీ, ఫార్మకాలజీ, ఎనాటమీలలో గోల్డ్ మెడలిస్ట్.

నాలాంటి మామూలు తెలివితేటలు గలవాళ్ళం కొందరం ఎలాగో మెడిసిన్ పాసయి కాకినాడ దగ్గర చిన్న వూళ్ళోనో, ఇతర పట్టణాల్లోనో ప్రాక్టీస్ పెట్టుకుని సెటిలయితే అతను మాత్రం ఫార్మకాలజీలో ఎం.డి. చేసి అమెరికా 'వలస' వెళ్ళిపోయాడు. అమెరికా వెళ్ళినవాళ్ళు తిరిగి రారంటారు కదా, వీడు తిరిగి వచ్చాడు. వచ్చినా ఏదో సిటీలో వుండక ఈ మారుమూల ఏజెన్సీ గ్రామంలో స్థిరపడ్డాడు.

"రీసెర్చి! రీసెర్చి అంటే ప్రాణంరా నాకు అనురాగ్!"

వీడికి అమెరికాలో సంపాదించిన డాలర్లు చాలానే వున్నాయనుకుంటాను.

ఫార్మకాలజీ అంటే మందుల శాస్త్రం. ఇది చదివినవాళ్ళు మెడికల్ ప్రాక్టీస్ చేయరు. మెడికల్ కాలేజీలలో బోధనావృత్తిలో చేరుతారు. లేదా మందులు తయారు చేసే కంపెనీల్లో చేరి మందుల తయారీలో పరీక్షలు చేయడంలో పనిచేస్తారు. మంచి జీతాలే వస్తాయి. కాని పేషెంటుకి చికిత్స చేసే పనిలో వుండరు.

రంగనాథం ఒక ఎక్సెంట్రిక్ (వింతమనిషి) అని నాకు తెలుసు. అయినా, ఎంత ఫ్రెండయినా కొన్ని వ్యక్తిగత విషయాలు అడగను. అమెరికాలో కొన్నాళ్ళు మంచి వుద్యోగాలు చేసి, పెళ్ళి చేసుకొని తర్వాత భార్యతో విడిపోయినట్లు మాత్రం తెలుసు.

"ఎందుకురా ఇంకా నీకు రీసెర్చి?" అంటే ఒకటే సమాధానం.

# రోచెస్

అర్ధరాత్రి హైద్రాబాద్ నగర ఆకాశంలో కోట్లకొద్దీ మెరిసే చుక్కల మధ్య ఒక చుక్క వేగంగా కదుల్తోంది. శబ్దం లేకుండా పొగ లేకుండా అతివేగంగా భూమి మానవులకి అర్థంకాని నక్షత్రశక్తిని వుపయోగించుకుంటూ అది భూమికి సుమారు ఆరువందల కాంతి సంవత్సరాల దూరంలో వున్న కెప్లర్ సిస్టంలోని కెప్లర్ 2బి అనే గ్రహం నుంచి బయలుదేరింది.

కెప్లర్ 2బి గ్రహంలో వినాశకరంగా పరిణమించిన కీటకాలని వదలించుకోవడం కోసం వాటినన్నిటినీ ఒక పెద్ద అంతరిక్షనౌకలో బంధించి వాటి శరీరాలనీ, గుడ్ల(ప్యూపాలు)నీ దూరంగా సుదూర అందరిక్షంలోకి తోసిపారవేసి పీడ వదల్చుకున్నారు కెప్లర్ గ్రహంలోని శాస్త్రజ్ఞులు.

అంతరిక్షనౌక ఆ తీరా సౌరకుటుంబంలోకి ప్రవేశించేసరికి దాని శక్తి క్షీణించింది. కొద్దిగా సూర్యశక్తిని పీల్చుకుంటూ పయనిస్తూ బుధగ్రహాన్ని దాటింది. సౌరకుటుంబంలో మూడో గ్రహమైన భూమి వాతావరణంలోకి ప్రమాదవశాత్తూ ప్రవేశించేసరికి ఒక్కసారి భగ్గుమని పేలిపోయింది.

పేలిపోయిన అంతరిక్షనౌక మాడి మసిఅయి అంతర్ధానం అయినా, కొన్ని ప్యూపాలు ఎంత వేడినయినా తట్టుకోగలిగినవి మాత్రం భూతలంమీద తేలుతూ అక్కడక్కడ వాలిపోయాయి.

భూమిమీద దక్షిణార్ధగోళంలో 17.3°N.78.4E, ల్యాటిట్యూడ్ దగ్గర హైద్రాబాద్ నగరంలో కొన్ని ప్యూపాలు అక్కడక్కడా వెదజల్లబడ్డాయి. మిరుమిట్లు గొలుపుతూ ఆకాశంలో పేలిక ఆ అంతరిక్షనౌక శకలాన్ని చూసేవాళ్ళెవరూ లేరు. హైద్రాబాద్ నగరం గాఢనిద్రలో వుంది.

❖ ❖ ❖

చిన్నప్పట్నించి సైన్స్ కథలు, సస్పెన్సు కథలూ చదవడం చాలా యిష్టం రజనీకాంత్‌కి. ప్రతి విషయం సైన్స్ దృక్పథంతో చూడటం అలవాటు.

ఈ గ్రహాలు, భూమీ, సౌరకుటుంబం దాటి అతని వూహలు ఎక్కడికో పయనిస్తూండేవి.

అసలు ఇంత విశాల విశ్వంలో ఇన్ని లక్షల గ్రహాల్లో మన భూమి తప్ప ఒక్క గ్రహంలోనయినా జీవరాశులుండకపోతాయా? ఎందుకు వుండవు? అవి భూమికి వస్తూ పోతూనే వుంటాయ్!

ఈ విధంగా ఆలోచించేవాడు.

చేసే వుద్యోగం బ్యాంకులో కాబట్టి సాయంత్రాలూ, ఆదివారాలు ఖాళీ. ఇంట్లో భార్యాపిల్లలూ, బయట ఆఫీసు పని... ఇవన్నీ సజావుగానే సాగిపోతున్నా.. రజనీకాంత్ అంతరాంతరాల్లో ఇవే ఆలోచనలు... అతని అంతర్గత జీవితం మరో కొలతలో నడుస్తోంది.

ఆ రోజు పొద్దున్నే కారు తీసుకుని ఇంటినుంచి శివంరోడ్డుకి వెళ్ళాడు. మందులషాపులో బి.పి. మందులు తీసుకున్నాడు. దాని పక్కనే వున్న బేకరీలో బ్రెడ్, చిప్స్, ఫ్రూట్‌జూస్ కొన్నాడు.

ఇదికాక ఈ రోజు ఆదివారం కాబట్టి ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ తయారుచేయను, బయటనుంచి టిఫిన్ పట్టుకురమ్మని పురమాయించింది ఇల్లాలు.

“ఒక డజను ఇడ్లీలు, సాంబార్ పార్సెల్” అని ఆర్డర్ చేసి ఉడిపి హోటల్ బయట తన కారు పార్క్ చేసుకుని పార్సెల్ కోసం ఎదురుచూస్తున్నాడు.

# ఆనందభవన్

అసలు రాత్రి పదిగంటలకి బయలుదేరాల్సిన రైలు ఎందుకనో గంట లేటయింది! సికింద్రాబాద్ ప్లాట్‌ఫారం వదిలేసరికి పదకొండు అవుతుంది.

ఎక్స్‌ప్రెస్ తెల్లారి ఏడుగంటలకల్లా భీమవరం వెళ్ళిపోతుంది.

ఏ.సి. టూ టయర్. నలుగురం స్నేహితులం. బాగా ఎంజాయ్ చేయాలనే కసితో రైలెక్కేశాం. అంటే... ఫ్లాస్కులో ఐస్, టిఫిన్ కారియర్‌లో పెళ్ళాలు సర్ది ఇచ్చిన స్నాక్స్, పేకముక్కలు, రెండు టీచర్స్ బాటిల్స్.

అవి కనపడకుండా హేండ్ బ్యాగ్‌లలో వున్నాయి.

ఎవరూ చూడకుండా, ఎవరికీ తెలియకుండా వాటర్ బాటిల్స్‌లో ఐస్ వేసి రెండు పెగ్గులు వేసి వాటర్ తాగినట్లు తాగేయడమే.

ఆ తర్వాత ఇక రెండు సీట్ల మధ్య పెట్టెలు ఎత్తుగా పెట్టి ఓ టవల్ పరిచి దానిమీద పేకముక్కలు పరిచి "కట్ ఫర్ ప్లేసెస్" అన్నాడు మురహరి. మురహరి రాజూ, నేను చిన్నప్పటి క్లాస్‌మేట్స్‌మి.

"ఏడిశావ్‌లే! రైల్లో ప్లేసులు ఎక్కడ మారతాం?"

"అరే, మొదలు ముక్కలు ఎవరు పంచాలో నిర్ణయించాలన్నా కట్ చేయాలి కదా!" అన్నాడు కృష్ణారావ్.

మూడోవాడు మూర్తి, నా పేరు భరద్వాజ. నలుగురం స్నేహితులం. హైద్రాబాద్ నగరంలో బ్యాంకుల్లో ఇద్దరు, ఎల్.ఐ.సి.లో ఒకరు, డిగ్రీ కాలేజీలో ఒకరు పనిచేస్తున్నాం.

అదేమిటో హైస్కూలునుంచి ఇప్పటిదాకా మా స్నేహం అలాగే నడుస్తోంది. వారానికొకసారయినా కలుస్తాం. కుటుంబాలు పిల్లలు, చదువులు, జీతాలు, అప్పులు... ఇవన్నీ జరిగిపోయి జీవితం కుంటిగుర్రంలా నడిచిపోతోంది.

మా స్నేహం మాత్రం ఆటంకం లేకుండా కొనసాగుతోంది.

ముప్పై ఏళ్ళుగా ఏ సమస్యలూ పట్టించుకోం. కలుసుకున్నప్పుడు పూర్తిగా తల మునకలయేట్లు ఎంజాయ్ చేయడమే.

రేపు మా ఐదో ఫ్రెండు బంగార్రాజు కూతురి పెళ్ళి భీమవరంలో. అందరికీ కామన్ ఫ్రెండ్ వాడు.

"తప్పదు, వెళ్ళి తీరాల్సిందే!" అన్నాడు మురహరి ఫోన్ చేసి.

"వెళ్ళడమే కాదు, వెళ్ళి పెళ్ళి చూసి తిరిగి వచ్చేదాకా ప్రతిక్షణం రసగుళికలాగా ఎంజాయ్ చేయాల్సిందే!" అన్నాడు మూర్తి.

రోజూ ఆఫీసు, పెళ్ళాం సాధింపులు, పిల్లలు, ర్యాంకులు, ఆఫీసరు బెదిరింపులు...

"ఒరేయ్ ఈ రెండ్రోజులూ అన్నీ మరిచి తేలిపోవాలి" అన్నాడు కృష్ణారావ్.

అందుకనే ఇన్ని ఏర్పాట్లు.

రైలు కదిలింది.

'గంట లేటు. ఎందుకనో, ఏమిటో!' అనుకుంటూ ఎవరో బెర్తులు వెదుక్కుంటున్నారు. మేం నలుగురం కాబట్టి మా చోటు కొంచెం ప్రత్యేకంగా వుంది.

రైలు కదుల్తుండగా ముక్కలు పంచుతున్నాడు మూర్తి.

"చిన్న చిన్న డిస్పోజబుల్ గ్లాసులుంటే బావుండేది" అన్నాడు మురహరి. వాటర్ బాటిల్‌లోని చల్లటి 'మద్య+నీటి' మిశ్రమాన్ని గడగడ తాగి.

# రూబీ! ఐ లవ్ యూ...!

**మే** నెల ప్రొద్దుట ఎండ వేడెక్కి రోడ్లు ఎనిమిది గంటలకే తళతళలాడుతూ మెరిసిపోతున్నాయి.

రోడ్డుమీద ఇంకా జనవాహన సంచారం అంతగా మొదలవలేదు. గాంధీనగర్ చౌరాస్తాలో పదిమంది ఒడ్డూ పొడుగూ ఉన్న వ్యక్తులు నిలుచుని ఉన్నారు.

కొందరి చేతుల్లో ఇళ్ళు శుభ్రం చేసే వాక్యూమ్ క్లీనర్స్, కొందరి చేతుల్లో రంగులు వేసే బ్రష్‌లూ, కొందరి చేతుల్లో ఇలాంటివే మరికొన్ని పరికరాలూ వున్నాయి.

రోడ్డుమీద ఒకటో రెండో కార్లు అటూ ఇటూ వేగంగా కదుల్తున్నప్పుడు వాళ్ళు వాటికేసి చూస్తున్నారు. అయితే వారిలో ఏ భావమూ లేదు. పనికోసం ఆదుర్దా లేదు.

బూడిదరంగులో ఉన్న జీన్స్‌లాంటి పాంట్లు, టీ షర్ట్‌లు, కొందరి తలలకి నలుపురంగు టోపీలు, ఒకరిద్దరికి ఎర్రటి గిరజాల జుట్టూ ఉన్నాయి.

వాళ్ళని చూస్తే పనికోసం నిలబడ్డ కూలీలలాగా తోస్తుంది. కానీ ఆధునికంగా ఉన్నారు.

గాంధీనగర్ చౌరాస్తా రోజు కూలీలు పనికోసం నిలబడే స్థలం. ఒకప్పుడు 'అడ్డా' అనేవారు. వందల సంవత్సరాలుగా అంతే!

కాని ఇది 2052...

మారిన హైద్రాబాద్ నగరం. గాంధీనగర్ చౌరాస్తాలో అడ్డా మాత్రం మారలేదు.

ఒకటే మారింది.

వాళ్ళు కూలీలు కాదు. కూలి కోసం నిల్చోబెట్టిన రోబోలు...!

❖ ❖ ❖

పదిమంది ఏండ్రాయిడ్ రోబోలకి యజమాని నీలకంఠం దూరంగా ఒక ఏ.సీ. టీ షాపులో అద్దాల వెనక బన్ తిని చాయ్ తాగుతున్నాడు. దశాబ్దాలు గడిచిపోయినా బన్, చాయ్ మారలేదు. కానీ లేబర్ పద్ధతి మారింది.

పైకి మనుష్యులలా కనిపించినా లోపల యంత్రాలు అవి. బయట చర్మాలూ, జుట్టూ, కీళ్ళు, కొద్దిగా మానవుల మెదడు 'ట్రాన్స్‌ప్లాంట్' చేయబడి, ఎక్కువ భాగం యంత్రాలతో పనిచేసే 'మరమనుషులు'.

ఏండ్రాయిడ్ బయోనిక్ రోబోలు అంటారు వాటిని. అంటే మగ ఆకారంలోనివి.

స్త్రీ ఆకారంలోవి కూడా ఉన్నాయి. గైనాయిడ్ రోబోలు!

ఇంకా పెంచుకునే కుక్కపిల్లలాంటి జంతు ఆకారంలో 'ఏనిమాయిడ్' రోబోలు కూడా మార్కెటులో దొరుకుతున్నాయి.

అన్ని పనులకీ ఇంట్లో నౌకరుల్లా పెట్టుకోవచ్చు. పెట్స్‌లా పెంచుకోవచ్చు. అద్దెకి తెచ్చుకోవచ్చు. లేదా కొనుక్కోవచ్చు.

నీలకంఠం బొంబాయినుంచి సెకండ్ హ్యాండ్ ఏండ్రాయిడ్ రోబోలని హోల్‌సేల్‌లో కొని తెచ్చి గాంధీనగర్ అడ్డాలో అదెకిస్తుంటాడు.

# జాగిలాలు

"**త**ప్పదా....?" అడిగాడు విప్లవ్.

"తప్పదు" గంభీరంగా అన్నారు సిద్దయ్యగారు..

మాట్లాడుతుంటే ఆయన కళ్ళల్లో ఏదో ఎర్రటి మెరుపు. దట్టంగా పెరిగిన తెల్లటి గడ్డం మీసం ఆయన వణికే పెదాలని దాచి ఉంచినా గొంతులో కాఠిన్యం, పట్టుదల స్పష్టంగా ఉన్నాయి.

"మురికి నదికివతల ఇక్కడ అరుణా కాలనీలో పిల్లలు పాలు, తిండీ లేక చచ్చిపోతున్నారు. పెద్దవాళ్లైతే ఓర్చుకోగలరు.. పిల్లలు ఎలా?

నదికవతల కుబేరా హిల్స్‌లో అంతులేని సంపద, ఆహారం... ఎన్నాళ్లీ దోపిడీ? మీరు నలుగురు వెంటనే బయలుదేరండి!"

రంగు వెలిసిన పాత డెస్క్‌టాప్ కంప్యూటర్ దగ్గర ఉన్న పాడ్‌పైన మౌస్‌తో క్లిక్ చేసాడు. రంగుల తెరమీద ముందు చుక్కలు చుక్కలు మెరిసి తరవాత గూగుల్ మ్యాప్స్ ప్రత్యక్షం అయ్యాయి.

కుబేరా కాలనీ రోడ్ నెంబర్ 2, ఆ తరవాత సుప్రియా మాల్, నక్షత్రా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Z+Science+Fiction+Marikonni+Kathalu**

* * *